Dr. B .R.AMBEDKAR OPEN UNIVERSITY
Prof. G. Ram Reddy Marg, Road No 46, Jubilee Hills, Hyderabad - 500 033
PUBLIC RELATIONS BRANCH

PRESS RELEASE

BRAOU/PR/46/2025

# విశ్వవిద్యాలయాలు విద్యా విలువలను పెంపొందించాలి

- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ డా. కె.కేశవ రావు**
- **అంబేద్కర్ వర్సిటీలో ముగిసిన "సామాజిక సాధికారత ఉత్సవాలు"**

**హైదరాబాద్, ఏప్రిల్ 14, 2025:** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన " సామాజిక సాధికారత వారోత్సవాల" ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజాపాలన), మాజీ రాజ్యసభ సభ్యులు, డా. కె. కేశవ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా. కె. కేశవ రావు మాట్లాడుతూ... నైపున్యతలేని కార్మికులకు నైపుణ్యత ఇచ్చే ప్రాధమిక లక్ష్యంతో సార్వత్రిక విద్య వ్యవస్థ, విశ్వవిద్యాలయానికి ఆ నాటి మంత్రి హోదాలో రూపకల్పన చేసామని గుర్తు చేసారు. విద్యా విలువలను పెంపొందిస్తూ అందరికీ ఉన్నత విద్యను ఉన్నత ప్రమాణాలతో అందించాలని సూచించారు. 43 సంవత్సరాల క్రితం సార్వత్రిక విద్యను అంకురార్పణ చేసే క్రమంలో భాగాస్వమ్యమైన తాను, ఈ రోజు అంబేద్కర్ వర్సిటీ ఎదిగిన క్రమం చూసి చాలా గర్వపడుతున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విస్తరించి సాంకేతిక విద్యా కోర్సు లతో ముందుకు వెళ్లాలని, నైపుణ్య కోర్సులు విద్యార్థులకు ఉపాధి కల్పించడమే కాకుండా వారిని గొప్ప పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుందని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 5 నుండి ఈ రోజు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించమని పేర్కొన్నారు. ప్రొ. చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ విశ్వవిద్యాలయాన్ని మరో మూడు దశాబ్దాలకు సరిపడే విధంగా మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించామని వాటికి ప్రభుత్వం ఆమోదం వేయడం సంతోషంగా ఉందన్నారు. దీంతో తమ భాద్యత మరింత పెరిగిందని, రానున్న రోజుల్లో నైపుణ్య కోర్సులను అందించేలా రూపకల్పన చేశామని కొన్ని ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకోనున్నట్లు, తద్వారా ప్రతీ సంవత్సరం 10 వేల

మంది విద్యార్థులను నైపుణ్య విద్యావంతులుగా తయారు చేయనున్నట్లు ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి ; రిజిస్ట్రార్ డా.ఎల్.విజయ కృష్ణా రెడ్డి ; పలు విభాగాల డైరక్టర్లు , డీన్లు, ప్రొ. ఆనంద్ పవర్ , ప్రొ. వడ్డాణం శ్రీనివాస్ , ప్రొ.పల్లవీ కాబ్డే , ప్రొ. రవీంద్రనాథ్ సోలోమన్, ప్రొ. పి. వెంకట రమణ , ప్రొ. ఎస్ రజిని , డా. బానోత్ ధర్మా , విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు , విశ్రాంత ఉద్యోగులు , మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. డా. కె. కేశవ రావు ను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులు కలిసి తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. తమను శాశ్వత ఉద్యోగులుగా నియమించేలా ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించాలని కోరారు. ఆయన స్పందిస్తూ సమస్యను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లుతానని సానుకూలంగా మాట్లాడారు.

అంతకు ముందు “ సామాజిక సాధికారత వారోత్సవాల లో” భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ‘ ప్రగతిలో భాగస్వాములు ’ (అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం - తెలంగాణ ప్రభుత్వం మధ్య సహకారం) , ‘అభ్యాస వారసత్వం’ (విశ్వవిద్యాలయ విద్యార్థుల విజయగాథలు) అనే రెండు డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. సాంస్కృతిక క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

## గోరటి వెంకన్న పాట :

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం , పూర్వ విద్యార్థుల సంఘం, ఆరో అడ్వర్టయిజింగ్ సంస్థ సంయుక్తంగా సోమవారం సాయంత్రం ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆధ్వర్యంలో ‘గోరటి పాట’ సంగీత సంధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

PUBLIC RELATIONS OFFICER